# దానియేలు ఆత్మీయ గుణాలక్షణాలు

బబులోను చెర 70 సంవత్సరాల కాలమందు దానియేలు జీవితము మరియు పరిచర్య కనబడుతుంది.దానియేలు అనే పేరుకి దేవుడు నా తీర్పరి అని అర్థం .దానియేలుకు బబులోనులో పెట్టబడిన పేరు బెల్తెషాజరు ఈ పేరుకు బయలు అతని జీవితమును కాపాడును అని అర్థం. దానియేలును కాపాడుటకు బయలు మరియు ఇతర అబద్ధ దేవతలు అవసరం లేదు. ఎందుకంటే అతడు సజీవుడైన నిజ దేవుడుని కలిగి ఉన్నాడు. దానియేలు 17 సంవత్సరాల వయసు నందు యూదాలో ఉన్న అనేక మంది యువకులతో పాటు రాజైన నెబుకద్నెజరుచే బబులోనుకు బానిసగా కొనిపోబడినవాడు. బానిసగా కొనిపోబడిన దానియేలు ఆరాజ్యానికి ప్రధానమంత్రి అయ్యాడు.

## దానియేలు ఆశీర్వాదమునకు కారణాలు

## 1. దేవునిలో పవిత్రమైన జీవితం కలిగినవాడు(దాని 1:8)

మనిషిని మూడు రకాలుగా సాతాను కొంటాడు

- ఆహారం (ఆది 25:29-34) ఏశావు ఆహారానికి అమ్ముడుపోయాడు.
- డబ్బు (2రాజులు 5:20-24) గేహజీ డబ్బుకు అమ్ముడుపోయాడు.
- స్త్రీ (2 సమూ 11:1-10) దావీదు స్త్రీ వ్యామోహంలో పడిపోయాడు

కానీ దానియేలు రాజుల ఆహారము తినడానికి అవకాశం వచ్చినా ఆహారము ద్వారా తనను తాను అపవిత్రపరుచుకోవడం, తన పవిత్రను

విడిచిపెట్టడం ఇష్టంలేక రాజులో ధైర్యంగా చెప్పి తన పవిత్రతను కాపాడుకున్నాడు.

## 2 .దేవుని మీద ఆధారపడినవాడు (దాని 2:16-19)

రాజు కల భావం మర్చిపోయాడు. ఆ కలభావం వివరించటానికి దానియేలు తన జ్ఞానంమీద ఆధారపడలేదు. తనయొక్క స్నేహితులమీద ఆధారపడలేదు. కానీ దేవుని యొక్క జ్ఞానం మీద ఆధారపడి దేవుని యొద్ద కనిపెట్టి ఆ భావం తెలుసుకున్నాడు.

## 3 .దేవుని స్తుతించి ఘనపరచినవాడు(దాని 2:19-23)

దేవుడు దానియేలుకు కలభావం బయలుపరిచిన తర్వాత దానియేలు దేవుని యొక్క ఔన్నత్యాన్ని, గొప్పతనాన్ని ఆయన స్తుతించి ఘనపరచి, కృతజ్ఞత చెల్లిస్తున్నాడు.

Source: Pas Abhisheck

## 4.దేవునిలో క్రమము కలిగినవాడు(దాని 6:10)

రాజు శాసనము విధించిన తర్వాత కూడా రాజు ఆజ్ఞకు భయపడక దేవునికి భయపడి తన క్రమము చొప్పున దేవునికి ప్రార్థించడానికి వెళ్ళాడు.

## 5.ప్రార్థన జీవితం కలిగినవాడు(దాని 6:10-18)

దానియేలు తన జీవితంలో ఏపని చేసిన తను ప్రార్థన పూర్వకంగానే చేశాడు. రాజు కల మరిచినప్పుడు ప్రార్థన పూర్వకంగా వివరించాడు. సింహాల బోనులో ఉన్నపుడు దేవునికి ప్రార్థించాడు. ప్రతి విషయంలోనూ తన ప్రార్థన జీవితాన్ని కలిగి ఉన్నాడు. తన జీవితాన్ని ప్రార్థన మీద కట్టుకున్నాడు.

## 6 .దేవునిలో యథార్థత కలిగినవాడు(దాని 6:22)

దేవుని ఎదుట నిర్దోషమైనవాడిగా, దోషము లేనివాడిగా, నమ్మకస్తుడిగా, యథార్థవంతుడుగా, దానియేలు జీవించినవాడుగా ఉన్నాడు.

## 7. దేవునికి ప్రియుడైనవాడు(దాని 9:23:10:11)

దేవునికి తన యొక్క క్రియలలో, విశ్వాసంలో, భక్తిలో, దేవుని చేత ప్రియమైన వాడిగా ఎంచబడ్డాడు. దేవునికి ఇష్టుడిగా బ్రతికాడు.

## 8 .దేవునికి మహిమకరంగా జీవించినవాడు(దాని 6:25-27)

దానియేలు యొక్క దేవునికి భయపడుడి అని రాజు శాసనాన్ని ప్రవేశపెట్టాడు. దానియేలు దేవుడు జీవముగలవాడు, విడిపించువాడు, రక్షించువాడు అని దేవునిని మహిమపరిచారు.

కాబట్టి ఈరోజు మనం దానియేలు వలే ఆశీర్వాదకరమైన జీవితాన్ని పొందుకోవాలంటే ఈ లక్షణాలు మనలో కలిగి ఉండాలి...దేవునితో సరియైన సంబంధం లేకుండా మనం దీవించబడలేము...దానియేలు వలే నీ జీవితాన్ని ప్రార్థనతో కట్టుకుని, పవిత్రంగా జీవిస్తూ, దేవునిలో నిలకడగా వున్నట్లయితే మనము అశీర్వాదమునకు వారసులమే...

అట్టి కృప దేవుడు మనకు దయచేయును గాక..! ఆమెన్..

Source: Pas Abhisheck